# పరీక్ష నిర్వహణలో గందరగోళం

- పాలమూరు యూనివర్సిటీ సెమిస్టర్ ఎగ్జామ్స్‌లో మారిన పేపర్
- పాత సిలబస్ ప్రశ్నాపత్రాలు ఇవ్వడంతో ఖంగుతిన్న విద్యార్థులు
- 45 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైన పరీక్ష
- కప్పి పుచ్చిన పీయూ పరీక్షల నియంత్రణ ఇన్‌చార్జి
- అధికారుల నిర్లక్ష్యంపై విద్యార్థులు, తల్లిదండ్రుల అసహనం

పాలమూరు,డిసెంబర్ 14 : పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలో మంగ ళవారం నుంచి యూజీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో గురువారం నిర్వహించిన ఐదో సెమిస్టర్ పరీక్షలో ఇంగ్లిష్ సబ్జెక్ట్ ప్రశ్నాపత్రం కొత్త సిలబస్ ప్రకారం కాకుండా పాత సిలబస్ పేపర్లు పరీక్ష హాల్‌లోని విద్యార్థులకు అందజేశారు. దీంతో విద్యార్థులు ఒక్కసారిగా కంగుతిని ఆందోళన గురయ్యారు. పరీక్ష 9:30గంటలకు ప్రారంభం కావాల్సిన పరీక్షను 45నిమిషాలు ఆలస్యంగా ప్రారంభించారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేశారు. జరిగిన అవకతవకలను పీయూ ఇన్‌చార్జి పరీక్షల నియంత్రణ అధికారిణి డా.శాంతిప్రియ ఏమి జరగలేదని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. ఇలాంటి తప్పులు జరగడంతో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై వారి భవిష్యత్‌పై ప్రభావం చూపుతుందని వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విధులపై నిర్లక్ష్యంపై వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తలిదండ్రులు డిమాండ్ చేశారు.


పూజ చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- అయ్యప్పస్వామికి పూజలు చేసిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు,డిసెంబర్14 : జిల్లా కేంద్రంలోని పాతపాలమూరులో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష వడ్డించి అన్నదానాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గణేశ్, బీఆర్‌ఎస్ నాయకుడు నవకాంత్, గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు అధైర్యపడొద్దు

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి


జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, డిసెంబర్ 14: మండలంలో ని ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉం టానని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి భరోసా కల్పించారు. జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ కార్యాలయానికి గురువారం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతం చేయడానికి తాను వెన్నంటే ఉంటానన్నారు. ఎవరూ అధైర్యపడొద్దని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టి గా పోరాడాలని పార్టీకి ద్రోహం చేసిన వారిని గుర్తించి వారితో అప్రమత్తంగా ఉండాలన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేసేలా పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు శంషోద్దీన్, చిమనగుంటపల్లి గ్రామ నాయకులు రామకృష్ణ, భగవంతు యాదవ్, మీడియా కన్వీనర్ అశోక్, కోళ్ల వెంకటేశ్, జాత్రు, శ్యామ్, విష్ణు, కౌన్సిలర్ పుట్టపాక మహేశ్ పాల్గొన్నారు.

### పంటల మార్పిడీని ప్రోత్సహించాలి

తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు పంటల మార్పిడిపై అవగాహన కల్పించి ప్రోత్సహించామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చిట్యాల శివారులోని ఓ రైతు పొలంలోని ఆయిల్ పాం తోటను గురువారం మా జీ మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 14వేల ఎకరాల్లో ఆయిల్ సాగును తీసుకొచ్చా మన్నారు. మన రాష్ట్రంలో 2 లక్షల ఎకరాల్లో ఆయిల్ పాం సాగుతో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచామన్నారు. అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతోనే రైతులకు మద్దతు ధర కల్పిస్తున్నామన్నారు.

### ప్రజాప్రతినిధులు ప్రజల మధ్యలోనే ఉండాలి

నియోజకవర్గంలో ప్రతి ప్రజాప్రతినిధులు ప్రజల మధ్యలోనే ఉంటూ మరింత సేవలందించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మాజీ మంత్రి నివాసంలో మున్సిపల్ కౌన్సిలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో పాలకవర్గానికి ఉన్న అధికారాలను ఉపయోగించుకొని ప్రజలకు మరిన్ని సేవలందించి వారి విశ్వాసం పొందాలని సూచించారు. నాతో ఉన్న వాళ్లకు ఏ చిన్న ఇబ్బంది కలిగిన తాను వెన్నంటే ఉంటానని భరోసానిచ్చారు. ప్రజలు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఎవరూ అధైర్యపడవద్దన్నారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, బండారు కృష్ణ, నాగన్నయాదవ్, సమద్, మహేశ్, జంపన్న, బాషానాయక్, నాయకులు తిరుమల్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, శ్యామ్, శరవంద, శేఖర్, రహీం, రమే శ్‌నాయక్, గోపాల్‌యాదవ్, కృష్ణ, శ్రీను, వినోద్ తదితరులు పాల్గొన్నారు.


కార్యకర్తలతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి

## ప్రజల పక్షాన పోరాటం చేస్తాం..

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, డిసెంబర్ 14 : ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నమ్మి ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారని, ఆరు గ్యారెంటీలను వందరోజుల్లో అమలు చేయకుంటే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. గురువారం జడ్చర్లలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ప్రజలు, పార్టీ కార్యకర్తలకు అన్ని వేళల్లో అండగా ఉంటానన్నారు. ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ ధన్యావాదాలు తెలియజేశారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అన్ని విధాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి దేశంలో ఆదర్శవంతమైన పాలన అందించారన్నారు. సాధ్యంకానీ హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయడం చేతగాక రాష్ట్రం అప్పుల్లో ఉందని తప్పుడు ప్రచారాన్ని మొదలెట్టిందని ఆరోపించారు. ఉద్యమస్ఫూర్తి కలిగిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అధికారంలో ఉన్నా, లేకున్నా గులాబీ నీడలోనే ఉంటారని, ఇతర పార్టీలోకి వెళ్లరని చెప్పా రు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ప్రజలకు మంచి చేస్తే తోడ్పాటు అందిస్తామని, నిర్ణయాత్మకమైన ప్రతిపక్ష పాత్రను పోషించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. అనంతరం మాజీ మంత్రి కార్యకర్తలతో సమావేశమై మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలను పరిష్కారానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# ప్రజాతీర్పును శిరసావహిస్తాం..

- బీఆర్‌ఎస్ కార్యకర్తలపై భౌతిక దాడులను సహించం
- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి


కొల్లాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, చిత్రంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు అభిలాశ్‌రావు

కొల్లాపూర్, డిసెంబర్ 14: ఎన్నికల్లో ప్రజా తీర్పును శిరసావహిస్తామని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలో తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాశ్‌రావుతో కలిసి ఆయన మాట్లాడారు. తనకు ఐదేండ్లుగా ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన నియోజకవర్గం ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా తాను ప్రజల వైపే ఉంటామని మాజీ ఎమ్మెల్యే బీరం స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని, ఎవరూ అధైర్యపడొద్దని పార్టీ శ్రేణులు, ప్రజలకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం సోమశిల-సిద్ధేశ్వరం వంతెన, 167-కే జాతీయ రహదారి, హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ, వాగులపై వంతెనల నిర్మాణం పూర్తిచేయించి ప్రజలకు వినియోగంలోకి తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. మంత్రి వర్గంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రిగా స్థానం లభించినందుకు జూపల్లికృష్ణారావుకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని, ముఖ్యంగా పర్యాటక రంగంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని బీరం డిమాండ్ చేశారు. గెలిచినా, ఓడినా ఉప్పొంగేదేలేదని, ప్రజల మధ్య ఉంటూ పోరాటాలు చేయడం తమకు కొత్తేమికాదని స్పష్టం చేశారు. గతంలో తాను గెలిచినప్పుడు నియోజకవర్గంలో ఎక్కడా కూడా దాడులు జరగడం కానీ, శాంతిభద్రతలకు విఘాతం కలుగలేదని బీరం స్పష్టం చేశారు. కానీ మొన్న కాంగ్రెస్ గెలిచిన తడువే తమ పార్టీ కార్యకర్తలు,నాయకుల ఇండ్లపై రాళ్లు రువ్వడం, భౌతికదాడులకు పాల్పడిన ఘటనలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తమైతే సహించబోమని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని గెలుపోటములు స్వీకరించే తత్వం ఉండాలన్నారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకపోతే వాటి అమలు కోసం పోరాడుతామన్నారు. కొల్లాపూర్ సమగ్రాభివృద్ధి కోసం, అలాగే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే బీరం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీలు సింగారం వెంకటయ్యాయాదవ్, కట్టా రాజేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుజ్జుల పరమేశ్, ఎంపీటీసీలు బుచ్చయ్య, శంకర్‌నాయక్, కౌన్సిలర్లు పస్పుల కృష్ణ, కృష్ణమూర్తి, ఎల్ఐసీ పాషా, బీఆర్‌ఎస్ మండలాల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, రామచందర్‌యాదవ్, యాదన్నగౌడ్, సురేందర్‌రావు, ధర్మయ్య, సాయిరాంయాదవ్, వేణుగోపాల్‌యాదవ్, జక్కుల నర్సింహ, సర్పంచులు దశరథంనాయక్, శ్రీనివాస్‌రెడ్డి, హరికృష్ణ ఉన్నారు.

## అయోధ్య నుంచి శ్రీలంకకు సైకిల్ యాత్ర

మరికల్, డిసెంబర్ 14 : మహారాష్ట్రకు చెందిన మాజీ సైనికులు డాక్టర్ సాహెబ్ రావు, శివ నారాయణ్ మిశ్రాకార్నర్, కులకర్ణే సుబేధర్ అయోధ్య నుంచి శ్రీలంకకు సైకిల్‌యాత్ర చేస్తూ గురువారం మండల కేంద్రానికి చేరుకున్నారు. వీరికి బీఆర్‌ఎస్ నాయకులతోపాటు విశ్వహిందుపరిషత్, భజరంగ్‌దళ్ సభ్యులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు మట్లాడుతూ ప్రతిరోజూ వంద నుంచి 150 కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర చేసున్నామని తెలిపారు. ఈ యాత్ర నవంబర్ 24వ తేదీన ప్రారంభించామని, శ్రీలంకకు చేరి అక్కడ 18రోజులపాటు యాత్ర చేసి తిరిగి అయోధ్య చేరుకుంటామన్నారు. స్వాగతం పలికిన వారిలో బీఆర్‌ఎస్ యువజన వి భాగం అధ్యక్షుడు గొల్లరాజేశ్‌తోపాటు కుర్వరవి, పరశురాం, నవీన్, మధుగౌడ్, నవీన్‌గౌడ్, మల్లేశ్, శ్రీరాములు, శెట్టిమల్లేశ్ పాల్గొన్నారు.


సైకిల్ యాత్ర చేస్తున్న వారికి స్వాగతం పలుకుతున్న నాయకులు